www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 20 ఏప్రిల్ 2025
5
చిత్తూరు



హతవిధీ..

దీపాలు వెలగవేంది..





- అంధకారంలో ప్రజలు విలవిల
- రూ.లక్షలు ఖర్చు అవుతున్నా తప్పని అవస్థలు
- వెలగని వీధి లైట్లు

అసలే మండుతున్న వేసవి.. ఉక్కపోతతో జనాలు విలవిలలాడుతున్నారు. ఆరు బయట సేద తీరడానికి రాత్రి సమయాల్లో వీధుల్లోకి వస్తున్నారు. చాలా వరకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు రాత్రి వీధుల్లోనే నిద్రిస్తున్నారు. ఇదిలా ఉండగా ఉక్కపోత కారణంగా విష పురుగులు, సర్పాల సంచారం అధికంగా ఉంటుంది. ఇలాంటి తరుణంలో వీధి దీపాలు ఎంతో అవసరం. కానీ వీధి దీపాల సమస్య కారణంగా ప్రజలు రాత్రిళ్లు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

ప్రజాశక్తి- పూతలపట్టు

మండలంలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రధాన రహదారులతో పాటు గ్రామీణ వీధుల్లో చాలా వరకు దీపాలు వెలగడం లేదు.. వాటి నిర్వహణపై అధికారులు దృష్టి పెట్టడం లేదు. తీవ్రమైన గాలుల కారణంగా బల్బులు కాలిపోయి పలు ప్రాంతాల్లో వెలుగులు కరువయ్యాయి. నిర్వాహణ పేరుతో ఏటా రూ..లక్షల ఖర్చు అవుతున్న చీకటి మాత్రం తప్పడం లేదు. మండలంలో మొత్తం 252 గ్రామాలు ఉన్నాయి. మండల పరిధిలో అత్యధికంగా మధ్యతరగతి, దిగువ తరగతి ప్రజలు ఉంటున్నారు. కనీసం ఫ్యాన్ కూడా లేని దుస్థితిలో అనేక కుటుంబాలు ఉన్నాయి. రాత్రి సమయాల్లో ఉక్కపోత నుంచి ఉపశమనం పొందాలంటే ఆరుబయట నిద్రించక తప్పదు. చాలావరకు గ్రామీణ ప్రజలు వీధుల్లో పడుకోవడానికి మొగ్గు చూపుతుంటారు. ఇలాంటి తరుణంలో వీధి దీపాలు వీరికి మరింత అండగా ఉంటాయి. కానీ మండలంలో చాలావరకు గ్రామీణ ప్రాంతాలు అంధకారంలో నలుగుతున్నాయి. నెలలు తరబడి వీధి దీపాలు పనిచేయకపోయినా మరమ్మతులకు నోచుకోవడం లేదు.

విషపురుగులు, పాములతో భయం

ఆరు బయట నిద్రించడానికి విషపురుగులు, పాములతో ఆందోళనగా ఉంది. చిన్నపిల్లలతో పాటు ఆరు బయట నిద్రిస్తుంటాం.. చీకట్లో ఏం జరుగుతుందో ఎలా గుర్తించగలమని ప్రజలు వాపోతున్నారు. వీధిదీపాల మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకుంటున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని పరిస్థితి..

మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ, రాంనగర్ కాలనీలోని కొన్నిచోట్ల వీధి దీపాలు సక్రమంగా పనిచేయడం లేదు. శేషాపురం, రామాపురం, కమ్మపల్లి, బిడారమెట్ట మరి కొన్ని గ్రామాల్లో వీధి దీపాల సమస్యలు నెలకొన్నాయి. ప్రస్తుత పరిస్థితిని గమనించి అధికారులు వీధి దీపాలపై చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

కానరాని 'స్వచ్ఛ ఆంధ్ర'

- కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..
- ఎక్కడి పేడ దిబ్బలు అక్కడే..
- ఫోటోలకే పరిమితం అవుతున్న అధికారులు

ప్రజాశక్తి- యాదమరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలు, అధికారులు భాగస్వామ్యం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. అయితే యాదమరి మండలంలో గ్రామపంచాయతీ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నెల మూడో శనివారం ఈ వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమం ప్రధాన అంశంగా జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రామాన పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ చేపట్టారు. అయితే యాదమరి మండలంలో మాత్రం పంచాయతీ అధికారులు ఫోటోలకే పరిమితం అవుతున్నారు తప్ప గ్రామపంచాయితీ పరిధిలో క్షేత్రస్థాయిలో పారిశుధ్యం కార్యక్రమాలు పూర్తిస్థాయిలో చేపట్టలేదు. దీనికి నిదర్శనమే ఈ కింది ఫోటోలు. గ్రామ సమీపంలోనే ఎక్కడక్కడే చెత్త, పేడ దిబ్బలు పేరుకుపోతున్నాయి. ఎక్కడి మురుగు అక్కడే నిల్వ చేరి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి..

మండలంలో 18 సచివాలయాల పరిధిలో 26 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అందులో 192 హాబిటేషన్స్ ఉన్నాయి. ఒకటి రెండు గ్రామపంచాయతీలు తప్ప మిగిలిన అన్ని గ్రామాల్లో రోడ్ల





మాదిరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రోడ్డు పక్కన ఉన్న పేడ దిబ్బలు - బురదమయంగా ఉన్న మాదిరెడ్డిపల్లి పిహెచ్‌సికి వెళ్లే దారి



పక్కన, చెత్తలు,పేడ దిబ్బలు, గ్రామాల్లో వీధుల్లో చెత్తలు, వీధి చివరన పేడ దిబ్బలు అలానే ఉన్నాయి. పంచాయతీ అధికారులు వీటిపై దృష్టి సారించకపోవడంతో పారిశుధ్యం లోపంతో ప్రజలు అనారోగ్యాలు పాలవుతున్నారు. గ్రామపంచాయతీలో డ్రైనేజీలో చెత్తాచెదారం కాలువలో నిండడంతో మురుగునీరు బయటికి వెళ్లకుండా అలాగే నిలిచిపోతోంది. దీంతో దోమలు వ్యాప్తి చెంది చిన్న పిల్లలు అనారోగ్యాల భారిన పడుతున్నారు. గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని జిల్లాస్థాయి అధికారుల నుంచి క్షేత్రస్థాయిలోని పంచాయతీ కార్యదర్శుల వరకు ఎన్నో సమావేశాలు పెట్టి పదేపదే చెబుతున్న పంచాయతీ కార్యదర్శులు మాత్రం తూతూ మంత్రంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయడంతోపాటు గ్రామాల్లో పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం మండలంలో నీరుగారిపోతోంది. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి మండలంలోనీ అన్ని గ్రామపంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

- షణ్ముగరామ్, స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్, జిల్లా కోఆర్డినేటర్

యాదమరి మండలంలో పది రోజుల క్రితం పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలు పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆదేశాలు ఇచ్చాం. గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉన్న గ్రామాల్లో చెత్తను, పేడ దిబ్బలను తొలగించేందుకు జెసిబిలు, ట్రాక్టర్లు ఉపయోగించి పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలని ముందస్తుగా ఆదేశాలు జారీ చేశాం. జిల్లా కలెక్టరు, ఎంపీడీవోలకు, ఈవోపీఆర్డీలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పదేపదే చెప్పడం జరిగింది. ఈఓపిఆర్‌డి అధికారి ప్రతిరోజు రెండు గ్రామపంచాయతీలలో పర్యవేక్షణ చేసి పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని చెప్పడం జరిగింది.

జిల్లాను చెత్త రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం

- సుధాకర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి

చిత్తూరు జిల్లాను చెత్త రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల చర్యలు చేపట్టింది. చిత్తూరు జిల్లాలో 3365 ప్రాంతాలను గుర్తించాం. అందులో ఇప్పటికే 2250 ప్రాంతాల్లో చెత్తను పెడదెబ్బలను పూర్తిగా తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాం. మిగిలిన ప్రాంతాల్లో ఈ నెల చివరి లోపు పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. గ్రామపంచాయతీలో పారిశుధ్య చర్యలు చేపట్టకపోతే సంబంధిత కార్యదర్శులపై చర్యలు తప్పవు.

22న బిఎస్ఎన్ఎల్ ప్రత్యేక క్యాంప్

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: ఈనెల 22వ తేదీ మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చిత్తూరు ఓవర్ బ్రిడ్జి పక్కన బిఎస్ఎన్ఎల్ హెడ్ ఆఫీస్‌లో వినియోగదారులకు ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆశాఖ డీఈ సురేంద్రనాథ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈప్రత్యేక క్యాంపులో సిమ్ కార్డులు బుకింగ్‌తో పాటు యాక్టివేషన్ చేయడం, ఫైబర్ కనెక్షన్లు సమస్యల మీద, అదే విధంగా సెల్ టవర్ సిగ్నల్ సమస్యల మీద వినియోగదారుల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటన ఆయన కోరారు.

చిత్తూరులో టెక్స్‌టైల్స్ పరిశ్రమలు



జాబ్ మేళాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రానున్న రోజుల్లో చిత్తూరు సీఎంసీ ప్రాంతంలో 10 నుంచి 15 కంపెనీలు ఏర్పాటు కానున్నాయని, చిత్తూరు జిల్లా యువతకు చిత్తూరులోనే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శనివారం పీవీకేఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాను ఎమ్మెల్యే ప్రారంభించారు. త్వరలో చిత్తూరులో టెక్స్‌టైల్స్, డిఎస్ఆర్ బైక్స్, క్యాడ్బరీ చాక్లెట్ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, టెక్స్ టైల్స్, ఇండస్ట్రియల్ ద్వారా యువతకు స్థానికంగానే ఉద్యోగాలు లభిస్తాయన్నారు.

22న బ్లాక్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోషణ పథకం ఐసిడిఎస్ ప్రాజెక్టులో ఖాళీగా ఉన్న బ్లాక్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ఉద్యోగాలను భర్తీ చేయుట కొరకు ఇది వరకు నిర్వహించిన కంప్యూటరు పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈనెల 22వ తేదీ మంగళవారం చిత్తూరు కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటలకు జిల్లా ఎంపిక కమిటీ ద్వారా మౌఖిక పరీక్షలు నిర్వహించబడునని, ఇంటర్వ్యూకి హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమ విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, కుల ధృవీకరణ, వ్యక్తిగత గుర్తింపు కార్డు లను (ఒరిజినల్) ధృవపత్రాలలో సకాలంలో ఇంటర్వ్యూకి రావలెనని జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారిణి జి. వెంకటేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పలమనేరు ఆర్‌డిఓ కార్యాలయంలో

రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈనెల 21న సోమవారం పలమనేరు ఆర్‌డిఓ కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంను ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. పలమనేరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని ప్రజల కొరకు ప్రత్యేకంగా ఏప్రిల్ 21న సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కేంద్రంలో జరిగే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

ప్రజాశక్తి - తిరుమల

బెంగుళూరుకు చెందిన బీఎంకే నగేష్ అనే భక్తుడు టీటీడీ సర్వ శ్రేయాస్ ట్రస్టుకు శనివారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి దాత తరఫున విరాళం డీడీని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి తిరుమలలోని అదనపు ఈవో కార్యాలయంలో అందజేశారు.

గ్రామ పంచాయతీలు, పురపాలకల్లో

ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు : కలెక్టర్



ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే మేయర్ అధికారులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం మెరుగైన పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక లక్ష్యంతో కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నెల మూడో శనివారం 'ఈ- చెక్' థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమాన్ని చిత్తూరు నగరపాలక కార్యాలయంలో కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్.అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ప్రారంభించారు. చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా మూడో శనివారం మెరుగైన పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక లక్ష్యంతో ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. నెలరోజుల పాటు క్షేత్రస్థాయిలో ఎలక్ట్రానిక్ వేస్ట్ నిర్వహణలో భాగంగా ఈ-చెక్ కార్యక్రమాన్ని అన్ని నగర, పురపాలక సంస్థల పరిధిలో, గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో సుమారు 5వేల మెట్రిక్ టన్నుల ఈ-వేస్ట్ ఉత్పత్తి అవుతుందని అంచనా ఉందన్నారు. వీటిని సరైన పద్ధతుల్లో రీసైక్లింగ్ చేయకపోవడం వల్ల సల్ఫర్, ఇతర ప్రమాదకర మూలకాలు భూమిలో, వాతావరణంలో కలుస్తోందన్నారు. ఈ - వేస్ట్ (ఎలక్ట్రానిక్ పరికరాలు) నియంత్రించడంలో భాగంగా రానున్న నెల రోజులపాటు క్షేత్రస్థాయిలో చేపట్టనున్న ఈ చెక్ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ గృహాలు, దుకాణాల్లోని వృధాగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాల పరిధిలోని సచివాలయాల్లో అప్పగించాలని కోరారు. ఇలా సేకరించిన ఈ వ్యర్థాలను ప్రైవేటు వెండర్స్ ద్వారా హానికరం కాని రీతిలో రీసైక్లింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే గురజాల మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజల సహకరించి కాలుష్యం లేని చిత్తూరు నగరంగా మార్చేందుకు అధికారులు, ప్రజలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు అధికారులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని పిలుపునిస్తూ జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. అలాగు పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరినూనె, సబ్బులు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్.రాజసింహులు, ఎంహెచ్‌ఓ డాక్టర్ లోకేష్, నగర పాలక అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ టౌన్ టాపర్‌గా

సిపిఎస్ఎన్ శ్రీ వివేకానంద విద్యార్థి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: శనివారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో చిత్తూరు మురుగానపల్లికి చెందిన పిఎస్ఎన్ శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థి అనీష్ 99.1 ర్యాంకు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచారని కళాశాల కరస్పాండెంట్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే తమ కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 16మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారని తెలిపారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో పవన్ కళ్యాణ్ 98.7, మహిత కీర్తి 98.6, యోహిత్ సాయి 98.1, తేజ 97.2, హాసిని 96.2, గణేష్96.2, సాహితి95.9, లికిత 95.1, ప్రశాంతి 94.8, మాన్యతారెడ్డి 94.7, స్నేహ 93.9, జిష్ణు రెడ్డి 93.1, రెడ్డి చార్విత 92.5, దిలీప్ కుమార్ 92.4, వినీత 91.9 జాతీయ స్థాయిలో జేఈఈ మెయిన్స్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను కరస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ నాగరాజు శెట్టి అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్ సత్యనారాయణ

సిసి రోడ్లు, కాలువ పనులు ప్రారంభం


ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నగరంలోని 7, 10, 11, 22, 28, 32, 36, 45, 47 వార్డుల్లో చేపట్టిన సిమెంట్ రోడ్లు, కాలువ పనులను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రారంభించారు. శనివారం పలు ప్రాంతాల్లో రూ.1.05కోట్లతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, మురుగునీటి కాలువల పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గురజాల మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోపే అభివృద్ధి పనులను పూర్తిచేసి ప్రారంభోత్సవంలో చేస్తుండడంతో నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్.రాజసింహులు పాల్గొన్నారు.



సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి- కార్వేటినగరం

మండలంలోని కేశవకుప్పానికి చెందిన గోపాల్ రాజు కరోనా వ్యాకిన్ వికటించి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నారని, రూ.25 లక్షల వరకు ఖర్చు అయిందని రైతు నాగేశ్వరరాజు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే థామస్ సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు సిఎం సహాయనిధి కింద రూ.10లక్షల అందించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో రూ.10 లక్షల చెక్కును గోపాల్‌రాజుకు ఎమ్మెల్యే అందించారు. ఎంపీడీవో చంద్రమౌళి, మాజీ సర్పంచ్ రవిరాజు, తదితరులు పాల్గొన్నారు.



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే థామస్

సదుం తహాశీల్దార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

రైతు నుంచి రూ.1,50,000లు డిమాండ్ చేసిన తహాశీల్దార్ లంచం డబ్బులు తీసుకొంటూ దొరికి పోయిన వీఆర్ఓ

సదుం మండల పరిధిలోని అమ్మగారిపల్లి గ్రామ విఆర్‌ఓ మహబూబ్ బాషా రైతు షఫీ ఉల్లా నుండి రూ.75 వేలు లంచం తీసుకుంటుండగా శనివారం తిరుపతి ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

వార్త మెయిన్‌లో..



అంచనాల కమిటీకి అన్నీ అంకెలే..

ప్రజా'దృష్టి'

పుంగనూరుకే ఎందుకు అంత ప్రాధాన్యత..?

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ఈనెల 16వ తేదీ శాసనసభ అంచనాల కమిటీ చిత్తూరు జిల్లాలో అమలు చేస్తున్న పథకాలు, వాటికి పెడుతున్న ఖర్చులపై జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మన్ జోగేశ్వరరావు అధ్యక్షతన రాష్ట్రంలోనే తొలి సమావేశం చిత్తూరు జిల్లాలో నిర్వహించింది.

ఈ సమావేశంలో వ్యవసాయం, వైద్య ఆరోగ్యశాఖ, ఉద్యానవన శాఖ, జిల్లా నీటి వనరుల అభివృద్ధి శాఖ, ఐసిడిఎస్, విద్య సమగ్ర శిక్ష అభియాన్, పంచాయితీ రాజ్, గ్రామ పంచాయితీ శాఖలు 2019-24 నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాల ఖర్చుల వివరాలపై అంచనా కమిటీ శాఖల వారీగా 10 శాఖల జమ, ఖర్చులను సమీక్షించింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉంటే ప్రతి పథకంలోనూ పుంగనూరుకి ఎందుకంత ప్రాధాన్యత ఇచ్చారని అధికారులను శాసనసభ అంచనాల కమిటీ ప్రశ్నించింది. ప్రతి పథకంలోనూ 60 నుంచి 40 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సకాలంలో ఖర్చు చేయాలని సూచించింది. గత ఐదేళ్లలో జిల్లా పరిషత్ నుండి 12 శాతం నిధులు మాత్రమే తాగునీటికి ఖర్చు చేయడానికి తప్పు పట్టింది. తాగునీరు, వైద్య ఆరోగ్యం ప్రాధాన్యతగా నిధులను కేటాయించి ఖర్చు చేయాలని సూచించింది. మామిడి గిట్టుబాటు ధరపై వ్యవసాయశాఖ కమిటీ దృష్టికి తీసుకురాగా ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి మామిడి రైతులకు ప్రయోజనం కలిగేలా చూస్తామని శాసనసభ అంచనాల కమిటీ తెలిపింది.

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు

జిల్లాలోని ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తే ఆరోగ్యశ్రీ శస్త్ర చికిత్సల కోసం ప్రభుత్వ ఖర్చులను తగ్గించుకోవచ్చని జిల్లా కలెక్టర్ సూచన మేరకు శాసనసభ అంచనాల కమిటీ చిత్తూరు జిల్లాలో ఉన్న 50 ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, 613 సబ్ సెంటర్లకు మౌలిక వసతులు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నట్లు శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మన్ జోగేశ్వరరావు సమావేశంలో ప్రకటించారు. ఎన్టీఆర్ వైద్య సేవ కోసం రూ.51 కోట్లు కేటాయించడం జరిగిందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 26వేల సర్జరీలు (ఆపరేషన్లు) నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, స్టాఫ్ నర్సులు ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేసి సర్జరీకి అవసరమైన పరికరాలను ఏర్పాటు చేసుకుంటే ఖర్చులు తగ్గించుకోవచ్చని సూచించింది.

అంకెలతోనే సరిపెట్టుకుంటారా..

శాసనసభ అంచనాల కమిటీ ముందు ప్రతి శాఖ ప్రభుత్వం నుండి కేటాయించబడిన బడ్జెట్‌తో పాటు ఖర్చుల వివరాలను సమగ్రంగా అందించాలని జిల్లా స్థాయి అధికారులకు చురకలంటిచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు నిర్దేశించిన గడువులోపు ఖర్చు చేయాలని ఆదేశించింది. మొత్తంగా శాసనసభ అంచనాల కమిటీ జిల్లా అధికారుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ పనితీరును పదేపదే ప్రశంసించింది.

పోషకాహారంపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని చవటగుంట అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషకాహార పదార్థాల ప్రదర్శన నిర్వహించి, బరువు తక్కువ పిల్లలకు అందించాల్సిన ఆహారం గురించి అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, రెండు సంవత్సరాల లోపు పిల్లలకు తీసుకోవాల్సిన వెయ్యి రోజుల సంరక్షణ సూపరువైజరు శకుంతల అవగాహన కల్పించారు. స్థానికంగా తక్కువ ధరలో దొరికే వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు ఎక్కువగా ఉపయోగించి సరైన పోషక ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు విజయ్ కుమారి, చిరంజీవులు, అరుణ్ కుమారి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

ప్రజాశక్తి -సోమల: సోమల ఆర్టీసీ బస్టాండ్‌లో పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో నారాయణ, టిడిపి నాయకులు మల్లికార్జున, మణి, చిన బాబు, శంకర, రత్న చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆదేశానుసారం చలివేంద్రం ఏర్పాటు చేశారని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి జయశంకర్, ఆనంద్ తెలిపారు.

వైభవంగా వసంతోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి -కార్వేటినగరం: రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం వసంతోత్సవాలను టీటీడీ ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి తోమాల, పంచాగ్రశ్రవణం వంటి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల దర్శన ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ సమర్పణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మునిశంకర్, ఆలయ అధికారి సురేష్‌కుమార్, దవందితలు రమేష్, శబరి, గోపాలాచారి, వేదపారాయణుల శర్మ, షరాఫ్ బాబు సురేష్ టీటీడీ సిబ్బంది భక్తులు పలువురు పాల్గొన్నారు.

టపాకాయల గోదాము తనిఖీ


టపాకాయల గోదాములను తనిఖీ చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: చౌడేపల్లి పట్టణంలోని పలు టపాకాయల గోదాములను పోలీసులు, రెవెన్యూ అధికారులు శనివారం తనిఖీ చేశారు. ఎస్సై నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ, కృష్ణయ్య, శంకరరావు టపాకాయల గోదాములను తనిఖీ చేసి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు గోడౌన్ దారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భారతి, వీఆర్ఓ శ్రీపతి రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-గుడిపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎస్సి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు ఏపీఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని గుడిపల్లి మండల ఎంపీడీవో రాధాకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సిలకు చెందిన అభ్యర్థులు 21 సంవత్సరం నుండి 50 సంవత్సరాల లోపు ఉండాలని దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు రెండు, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, బ్యాంకు బుక్, కుల ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని దరఖాస్తు మే నెల 10వ తేదీ వరకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని, ఆసక్తిగల వ్యక్తులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్త వహించాలి

వైద్యాధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి


సలహాలు, సూచనలు అందిస్తున్న వైద్యాధికారి

ప్రజాశక్తి -సోమల: తీవ్రమైన ఎండలు కాస్తున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అధికంగా నీరు తాగాలని, నీరసంగా అనిపించినప్పుడు ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగాలని, మరి ఏదైనా సమస్య వచ్చినప్పుడు వైద్య బృందాన్ని కలిసి సలహాలు, సూచనలు పాటించాలని సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి అన్నారు. ఇరికి పెంట పంచాయతీ మేటి మంద గ్రామంలో శనివారం 104 ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించారు. గ్రామంలోని సుమారు 82 మందికి బీపీ షుగర్ రక్తపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అమరనాథ్, ఏఎన్ఎం మదనిక, ఆశా కార్యకర్తలు, గుణవతి, నాగరత్న, శ్రీలత, 104 వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్య ప్రారంభానికి కసరత్తు


నివేదికను అందిస్తున్న కమిటీ సభ్యులు

ప్రజాశక్తి- గుడుపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ విద్యను ప్రారంభించేందుకు విశ్వవిద్యాలయ అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా విశ్వ విద్యాలయ ప్రాంగణంలో ఇద్దరితో కూడిన కమిటీ సభ్యులు ఆచార్య పి వెంకటకృష్ణ, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఆచార్య ఎం రాజశేఖర్ బాబు, వేలూరు విట్ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలోని భవనాలను, వసతులను సందర్శించి ఈ విద్యా సంవత్సరం నుంచి కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ విత్ మిషన్ లెర్నింగ్ ఈ రెండు విభాగాలకు సంబంధించిన ఇంజినీరింగ్ విద్యను ప్రారంభించేందుకు నివేదికను తయారుచేసి విశ్వవిద్యాలయ అధికారులకు సమర్పించారు.

బాధిత కుటుంబానికి అండ: ఎమ్మెల్సీ


బాధిత కుటుంబ సభ్యులకు చెక్ అందిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- కుప్పం రూరల్ : బాధిత కుటుంబానికి అండగా ఉండి కుటుంబ సభ్యులను ఆదుకుంటామని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబులు తెలిపారు. శుక్రవారం కుప్పం పట్టణంలో జరిగిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మెకానిక్ మహబూబ్ బాషా కుటుంబ సభ్యులను టిడిపి నాయకులు పరామర్శించారు. ఆయన మృతి పై సంతాపం తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున 3 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించిన చెక్కును ఎమ్మెల్సీ స్థానిక టిడిపి నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్య: ఎస్‌పి

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని ఎస్‌పి మణికంఠ చందోలు, కుప్పం డిఎస్‌పి పార్థసారథి హెచ్చరించారు. శుక్రవారం కుప్పంలో చోటుచేసుకున్న ఘటనపై స్పందించిన ఎస్పీ శనివారం కుప్పం డిఎస్‌పి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వాహనాన్ని వేగంగా నడుప రాదన్న మహబూబ్ బాషాపై రౌడీ దాడి చేశాడని తెలిపారు. ఈ దాడిలో మహబూబ్ బాషా ప్రాణాలు కోల్పోయారని, దాడికి పాల్పడ్డ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. స్థానికంగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే స్థానికంగా గంజాయి రవాణాలను అరికట్టామన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

శునకానికి అంత్య క్రియలు



ప్రజాశక్తి -గుడిపాల: ప్రాణంగా పెంచుకున్న ఓ శునకానికి శనివారం అంత్య క్రియలు నిర్వహించి తమ ప్రేమను చాటుకున్నారు. గుడిపాల మండలం లోని రాసనపల్లి గ్రామానికి చెందిన ప్రకాష్ వేలాంగన్ని మాజీ వైస్ ఎంపీపీ దంపతులు ఎంతో ఆప్యాయంగా పెంచుకున్న శునకం అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఈ శునకానికి మనుషులకు నిర్వహించినట్లే దహన సంస్కారాలు నిర్వహిం చారు. తన కుటుంబంలో ఒక వ్యక్తిని కోల్పోయామని వారు కన్నీటి పర్యంతమయ్యారు.

ఆరోగ్య కేంద్రం తనిఖీ


ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న వైద్యాధికారి

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: జిల్లా ఆరోగ్యశాఖ అదనపు వైద్యాధికారి డాక్టర్ వెంకటప్రసాద్ చౌడేపల్లి ఆరోగ్య కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. లెప్రసీ, టిబి, హెచ్ఐవి కేసుల గురించి ఆరా తీసి వివరాలు తెలుసుకున్నారు. టిబి వ్యాధిగ్రస్థులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకో వాలన్నారు. స్పర్శ లేని తెల్లమచ్చలు ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్ష చేయించుకోవాన్నారు. కుష్టు వ్యాధి గ్రస్థులకు ఉచితంగా ఎంసిఆర్ , అంగవైకల్యం ఉన్న వాళ్లకు శస్త్రచికిత్సలు చేయిస్తామన్నారు. గర్భిణులకు, టి బి కేసులకు హెచ్ఐవి పరీక్ష తప్పనిసరిగా చేయాలన్నారు. అన్ని ఇండికేటర్లు100 శాతం సాధించాలన్నారు. టిబి, సికిల్ సెల్ టెస్టులు త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ కుమార్ , సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలి: కలెక్టర్


నీటి తొట్టెలను పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి - బంగారుపాళ్యం: డాక్టర్లు, సిబ్బంది సమయ పాలన పాటించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా బంగారుపాళ్యం సామాజిక ఆరోగ్య కేంద్రం అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లతో సమావేశమై ఆరోగ్య సేవల నిమిత్తం సామాజిక ఆరోగ్య కేంద్రం నకు వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల బాధ్యతగా ఉండా లని, డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిం చాలని, పేషెంట్లకు డాక్టర్స్ అందుబాటులో ఉండాలని సూచించారు. పేషెంట్లకు అవసరమైన అత్యవసర మందులను కొనుగోలు చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు సామాజిక ఆరోగ్య కేంద్రానికి 250 నుండి 300 దాకా ఓపి కేసులు వస్తుంటాయని డయాలసిస్ కేంద్రానికి చుట్టు పక్కల ప్రాంతాల డయాలసిస్ పేషెంట్లు వస్తుంటారని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శిరీష కలెక్టర్ కు వివరిం చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రాజేంద్ర ప్రసాద్, ఇన్‌ఛార్జి ఎంపీడీఓ శ్రీధర్, మాజీ జెడ్పీ ఛైర్మన్ కుమార రాజా, సర్పంచ్ పద్మావతి ఇతర సంబంధిత మండల స్థాయి అధికారులు పాల్గొ న్నారు. స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పిలుపు నిచ్చారు. మండలం పాలేరు గ్రామ పంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. కలెక్టర్ గ్రీన్ అంబాసిడర్లు లతో ముఖాముఖి నిర్వహించారు. గ్రీన్ అంబాసిడర్లు జీతాల పెంపు, ఇన్సూరెన్స్ విషయమై పరిష్కరిస్తామన్నారు. బంగారు పాలెం గ్రామపంచాయతీ పరిధిలో హై ప్లజర్ క్లీనింగ్ మిషన్ ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసే విధానాన్ని వివరించారు. పశువుల నీటి తొట్టెను పరిశీలించి తోటల్లో నీరు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు . అనంతరం ఈ కలెక్షన్స్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు.

దాతలు ఆదుకోవాలి..

కాలేయ వ్యాధితో విద్యార్థిని సతమతం


కాలేయ వ్యాధితో బాధపడుతున్న సుమజ

ప్రజాశక్తి -వెదురుకుప్పం: దాతల సాయం కోసం బాధిత విద్యార్థిని ఎదురుచూస్తోంది. చదువులో ముందు సాగుతోంది. అయితే ఇటీవల కాలేయ వ్యాధితో ఆస్పత్రిలో చికిత్స పొందుతోందని పెద్ద మొత్తంలో చికిత్సకు డబ్బు అవసరం వుందని, పేద కుటుంబమైన తాము అంత ఖర్చు చేసే స్థోమత లేదని విద్యార్థుతల్లిదండ్రులు పేర్కొన్నారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గం పరిధిలో వెదురుకుప్పం మండలం, నల్లవెంగనపల్లి పల్లె పంచాయతీకి చెందిన మునిరాజ శెట్టి, ఉష దంపతుల కుమార్తె సుమజ ఇంటర్మీడియట్ బైపిసి పూర్తి చేసింది. ఏడు రోజులుగా తీవ్ర జ్వరం వచ్చిందని శరీరంలో కొన్ని కణాలు తగ్గడం వల్ల తిరుపతి స్విమ్స్ తీసుకెళ్లామని తెలిపారు. అక్కడ స్విమ్స్ వారు లివర్ దెబ్బతిందని, లివర్ ట్రీట్మెంట్ కోసం తమిళనాడు వేలూరు సిఎంసికి వెళ్లాలని సూచించారన్నారు. సీఎంసి వారు పరీక్షలు చేసి అమ్మాయికి శరీరంలో లివర్ పూర్తిగా దెబ్బతిందని, లివర్ మార్పిడి చేయించు కోవాలని సిఫార్సు చేశారని, దీనికి 25 లక్షల నుంచి 30 లక్షల మధ్య ఖర్చు అవుతుందని తెలిపారన్నారు. ప్రస్తుతం ఆ కుటుంబ సభ్యులు అంత మొత్తం భరించు కోలేమని తెలిపారు. దాతలు వెంటనే స్పందించి ఆ నిండు ప్రాణాన్ని కాపాడాలని కోరారు. దాతలు తమ డబ్బులు పంపేవారికి కింద తెలిపిన ఆ అమ్మాయి తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లుకు మీరు ఫోన్‌చేసి ఆర్థిక సాయం అందించాలని కోరారు. తండ్రి ఏ మునిరాజా శెట్టి ఫోన్ నెంబర్ 9502173642, తల్లి జిఉష ఫోన్ నెంబర్: 8179211660 నెంబర్లను సంప్రదించాలన్నారు. దాతలు ఆదుకోవాలని కోరుతు న్నారు.

దూదేకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డిజి గఫూర్



ప్రజాశక్తి -వెదురుకుప్పం: నూర్ బాషా (దూదేకుల సంఘం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డిజి గఫూర్ ఎన్నికయ్యారు. రాష్ట్ర నూర్ బాషా (దూదేకుల) ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, వైసిపి మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సయ్యద్ బాజీ అధ్యక్షతన నిర్వహించారు. శుక్రవారం విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాజీ ఆదేశాల మేరకు దూదేకుల నూర్ బాషా ముస్లిం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి చెందిన డిజి గఫూర్ ను నియమించారు. నూర్ బాషా ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డిజి గఫూర్‌ను ఎంపిక చేశారని రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌ఛార్జి డి హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిజి గఫూర్ మాట్లాడుతూ తనను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న నూర్ బాషా ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం కుటుంబ సభ్యులకు, రాష్ట్ర నూర్ బాషా ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎస్ బాజీకి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే రాష్ట్రం మొత్తం పర్యటించి జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీలు ఏర్పాటుకు కృషి చేస్తానని, నూర్ బాషాల అభ్యున్నతి కోసం, హక్కుల, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒక్కో హామీ అమలు: ఎమ్మెల్యే


స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొన్న ఎమ్మెల్యే వీఎం థామస్

ప్రజాశక్తి-కార్వేటినగరం : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్ పేర్కొన్నారు. కార్వేటి నగరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జిడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్ 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర'ను ఎంపీడీవో చంద్రమౌళి ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్‌తో కలిసి చెత్త, ఎలక్ట్రానిక్ వస్తువులను తొలగించారు. పరిశుభ్రంగా ఉంటే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. మేలో తల్లికి వందనం అమలు అవుతుందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి మండల శాఖ అధికారులు కృషి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చెంగ్రాయల్ యాదవ్, కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు, బీసి సంఘం అధ్యక్షులు రవి యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రవి కుమార్, మాజీ అధ్యక్షులు వాసు దేవరెడ్డి, టిడిపి నాయకులు రాజా, యోనా, సోమశేఖర్ యాదవ్, సందని, జగన్నాథం, దస్తగిరి, రవిరాజు, చంద్రమౌళి, రమేష్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు యాదవ్, అన్నామలై, మోహన్, గణేష్ రాజు, మురళి, దామోదరం, జనసేన ఇన్‌ఛార్జి పొన్నా యుగంధర్, తహశీల్దారు నాగరాజు, ఈవోపిఆర్డి నాగరత్న మ్మ, పంచాయతీ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న


గౌతు లచ్చన్నకు నివాళులర్పిస్తున్న బుస్సా నాగరాజు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న అని టిడిపి సాధికార సమితి అధ్యక్షులు బుస్సా నాగరాజు గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతిని నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న స్వతంత్ర పోరాటంలో పాల్గొని ఉద్యమాలు చేపట్టారన్నారు. కల్లు గీత సహకార సంఘాలను ఏర్పాటు చేసి వారి జీవనాభివృద్ధికి దోహదం చేసి గీత కార్మికుల ఆరాధ్యదైవం అయ్యారని ప్రశంసించారు. జిఓ 16 ద్వారా గీత కులాల ఐక్యతకు పాటు బడిన మహోన్నత వ్యక్తి గౌతు లచ్చన్న అని, ఆయన స్ఫూర్తి, ఆశయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కులాలకు 10శాతం మద్యం దుకాణాలను రిజర్వేషన్ కల్పించి గీత కులాల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి గీత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు మహేంద్ర గౌడ్, నీరజాక్షులుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బుసా జనార్ధన్ గౌడ్, జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి లేబాకుల మురళిగౌడ్, గౌడ్ సంఘం నాయకులు కె బాలాజీగౌడ్, బి గోపిగౌడ్, బి నాగయ్య గౌడ్, ఎ హరిగౌడ్, వి లోకనాథంగౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ జ్ఞాన సుధ విద్యాలయ వార్షికోత్సవం



బెస్ట్ పేరెంట్ అండ్ స్టూడెంటు అవార్డులు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -విజయపురం (నగరి): శ్రీ జ్ఞాన సుధ విద్యాలయం వార్షికోత్సవ సంబరాలు కరకంతాపురం లో జేకే కళ్యాణ మండపంలో వైభవంగా నిర్వ హించా రు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథు లుగా విచ్చేసిన నగరి డిఎస్‌పి సయ్యద్ మహమ్మద్ అజీజ్ , తిరుపతి విశ్వం విద్యా సంస్థల అధినేత విశ్వనాథ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులు ధనపాల్ ఆచారి, కోదండం, కోటేశ్వర్ రావు, కళ్యాణ్ తమ సందేశాలు అందించారు. విజేతలైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు డిఎస్‌పి సయ్యద్ మహమ్మద్ అజీజ్, విశ్వనాథ రెడ్డి బెస్ట్ పేరెంట్ అండ్ బెస్ట్ స్టూడెంట్ అవార్డులు ప్రదానం చేశారు. విద్యా ర్థులు సాంస్కృతిక కార్యక్ర మాలతో, కరాటే విన్యాసాలతో, మిమిక్రీ మ్యాజిక్ లతో అలరిం చారు. ఆ సంస్థ కరస్పాండెంట్ సుభాషితి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విజ్ఞాన సుధలు పంచడానికి తమ సంస్థ 2 ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ ఉత్సవంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

ప్రధానోపాధ్యాయులు భాస్కర్



సరస్వతి పూజ నిర్వహిస్తున్న విద్యార్థులుల

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: విద్యతోనే ఉన్నత శిఖరాలకు ఎదగచ్చని ప్రధానోపాధ్యాయులు భాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని తగ్గు వారి పల్లి పంచాయతీ ఆండారెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత పాఠశాలకు వెళ్తున్న విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణ ఉన్నత ఆశయం కలిగి ఉండాలని దాని వల్ల అభివృద్ధి చెందుతారని ఆశయం లేనిది ఎదిగేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రతి ఒక్కరూ ఉన్నత ఆశయాలతో విద్యనభ్యసించి ఎదగాలన్నారు అనంతరం సరస్వతీ, ఓంకార పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి సుశీల ఉపాధ్యాయులు ఆముద వల్లి, అరుణ, బాష పాల్గొన్నారు.

పాడి పరిశ్రమలో నైపుణ్యత కనబరచాలి

పశుసంవర్థక శాఖ జెడి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: పాడి పరిశ్రమలో నైపుణ్యత కనబరచాలని పశుసంవర్ధక శాఖ జెడి అన్నారు. శనివారం మండల పరిషత్ కేంద్రంలో పాడి రైతులతో పశుసంవర్ధక శాఖ ఏడి షేక్ ఆసిఫ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడి ఆరిఫ్ మాట్లాడుతూ పల్లెల్లో పాడి పరిశ్రమతో అధిక సంఖ్యలో జీవనం సాగిస్తున్నారని పాడితో పాటు గొర్రెలు, మేకలు, బయలర్ కోళ్ళు, పెరటి కోళ్ళు పెంపకాలు చేపట్టాలని వీటిని సంరక్షించు కునేందుకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తుందని గ్రామీణ ప్రాంత ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో నెక్ ఛైర్మన్ శ్రీనివాసులు నాయుడు, నెక్ మాజీ ఛైర్మన్ రమేష్ బాబు, డాక్టర్లు మోహన్ బాబు, యూనీస్ , బాలాజీ, హేచరీస్ మేనేజర్ రాజేంద్ర, పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.


పెయిన్ కిల్లర్ మందుల వాడకంపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు


పెయిన్ కిల్లర్ వాడకం ప్రమాదకరం

ప్రజాశక్తి- విజయపురం: ప్రతి నొప్పికి పెయిన్ కిల్లర్ మాత్రలు వాడడం అత్యంత ప్రమాదకరమని వైద్య నిపుణులు హెచ్చరిం చారు. స్థానిక మండల కేంద్రంలో పెయిన్ కిల్లర్ వాడకంపై డాక్టర్ రమేష్, సంతోష్ నిజాం ఇన్‌స్టిట్యూట్ నుంచి విజయపురం మండలం సచివాల సిబ్బందికి శనివారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ చాలామంది పెయిన్ కిల్లర్స్ విపరీతంగా వాడుతూ ఉంటారు. ఏ చిన్నపాటి నొప్పి కలిగిన వెంటనే ఒక టాబ్లెట్ వేసేస్తుంటారని అయితే పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడడం వల్ల అనేక రకాల తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారన్నారు. పెయిన్ కిల్లర్స్‌ను వైద్యుల సలహా లేకుండా వాడడం కూడా మంచిది కాదని హెచ్చరించారు. చికిత్సా ఫిజియోథెరపీలో ఎలక్ట్రోథెరపీ పద్ధతులు, మాన్యువల్ థెరపీ విధానాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఏం సురేంద్ర కుమార్, సం పూర్ణ ,శాంతి, రామ్మూర్తి, నిఖిల్, చిరంజీవి, సెల్వ రాజ్, అన్ని శాఖ లకు సంబంధించిన సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధిద్దాం.. పర్యావరణం పరిరక్షిద్దాం..


కుప్పంలో

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి, పర్యా వరణాన్ని పరిరక్షించు కోవా లంటూ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబులు పిలుపునిచ్చారు. శనివారం వారు కుప్పం పట్టణంలోని ఆర్టీసీ డిపో నందు నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డిపో పరిధిలో ప్లాస్టిక్ వేత, చెత్త నిర్మూలన కార్యక్రమంలో భాగంగా చీపుర చేత పట్టి, డిపోను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, నియోజవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మండల తాసిల్దారు చిట్టిబాబు, డిపో మేనేజరు, సిబ్బంది పాల్గొన్నారు.


చిత్తూరు పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో..

చిత్తూరు అర్బన్ : 'స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛత దివస్'లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయం, ఏఆర్ కార్యాలయం, జిల్లా వ్యాప్త అన్ని పోలీస్ స్టేషన్లలో 'క్లీన్ అండ్ గ్రీన్' నిర్వహించారు. స్వచ్ఛత మన బాధ్యత అని, అందరూ భాగస్వామ్యులు కావాలని ఎస్‌పి మణికంఠ చందోలు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఏఆర్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఏఆర్‌డి ఎస్‌పి చిన్ని కృష్ణ, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి పరిసరాలు శుభ్రం చేయించి మొక్కలు నాటారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నిత్యబాబు వారి సిబ్బందితో కలిసి ప్రభా గ్రాండ్ హోటల్ వద్ద మునిసిపల్ పార్క్‌లో క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారు.

గంగాధర నెల్లూరు: 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర'లో భాగంగా మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో ఈ వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ నిర్వహించారు. ముక్కల్లత్తూరు గ్రామ పంచాయతీ ఎం నాశం పల్లిలో ఎంపీడీఓ హరి ప్రసాద్ రెడ్డి స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కర పత్రాలు అందించి ఇ వేస్ట్ ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.


పూతలపట్టులో


పూతలపట్టు: పక్కాల గుట్టలో నిర్వహించిన శనివారం నిర్వహించిన స్వచ్ఛ్ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ఎమ్మెల్యే మురళీ మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దొరబాబు, నాయకులు చంద్ర మౌళి, మురళి నాయుడు గణపతి, అధికారులు పాల్గొన్నారు.

సోమల: సోమలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ వేస్ట్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎలక్ట్రానిక్ వృథాగా పడవేయకుండా వస్తువులను పంచాయతీ వారికి అందించాలని ఎంపీడీవో కోరారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రభాకర్, వరదం వెంకటరమణ పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ కార్మికులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర'లో పలమనేరు ఎమ్మెల్యే ఎన్ అమరనాథ్ రెడ్డి ర్యాలీని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ వేస్ట్ వ్యర్థలతో పర్యావరణ సమతుల్యత పూర్తిగా దెబ్బతింటుందని వాటిని తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ.రమణారెడ్డి, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ బాబా, మున్సిపల్ సిబ్బంది తో పాటు టిడిపి నాయకులు ఆర్బీసీ కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు,ఖాజా పీర్, చాంద్ భాషా, బీ.ఆర్.సి కుమార్, లోకేష్ ఆచారి, నదీం, సురేష్, మురళీ, చందు పాల్గొన్నారు.

విజయపురం: శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు గోపి, విజయవర్మ, వెంకమరాజు, విజయకుమార్ పాల్గొన్నారు.

ఐరాల: కాణిపాక వరసిద్ధి ఆలయంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రను నిర్వహించారు. మొదట సిబ్బందితో స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. ఆ తరువాత ర్యాలీగా దేవస్థానం అతిథి గృహం నుండి బస్టాండు, అన్నదానం తదితర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈవో ఆఫీస్, మాడ వీధులు ప్రాంతాల్లో పరిశుభ్రత చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు



ఐరాలలో

ధనంజయ, ఎస్వి కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్లు వాసు, కోదండపాణి, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

విజయపురం: మండలంలో స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్రను తహశీల్దారు కిరణ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఇ–వ్యర్థాలను తొలగిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ లు సురేంద్ర కుమార్, గాయత్రి, ఆంజనేయులు , శాంతి, సంపూర్ణ, సెల్వం, వీఆర్వోలు మేఘ నాథం, వివేకానంద, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: జిల్లా సచివాలయ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ –వ్యర్థాలను సేకరించారని డిఆర్ఓ కె.మోహన్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు విజయలక్ష్మి, అనుపమ, వివిధ సెక్షన్ల పర్యవేక్షకులు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టరేట్ ఏవో కులశేఖర్, సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.